శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## శ్రీ ప్రసన్నుడి హుండీ ఆదాయం 15.29 లక్షలు

**బిట్రగుంట, సెప్టెంబరు 26 ప్రభాతవార్త** బోగోలు మండలం కొండబిట్రగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ హుండీ లెక్కింపు ద్వారా 15 లక్షల 29 వేల 982 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ ఇవో ఎ.రాధాకృష్ణ తెలిపారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీరాంమాల్యాద్రి, ధర్మకర్తల మండలి సభ్యులు,గ్రామపెద్దలు పాల్గొన్నారని ఆయన తెలిపారు.

## పారిశుధ్య సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించండి



**నెల్లూరు కార్పొరేషన్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త** వర్షాకాలపు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా నగర వ్యాప్తంగా డ్రైను కాలువల్లో పూడిక తీత పనులు, మురుగు పారుదలకు చర్యలు, దోమల వ్యాప్తి నిర్మూలన వంటి వివిధ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి, పారిశుధ్య సమస్యలను పరిష్కరించాలని నగర పాలక సంస్థ కమీషనర్ వికాస్ మర్మత్ అధికారులకు సూచించారు. పారిశుధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా స్టోన్ హౌస్ పేట, రేబాలా వారి వీధి, ఏసీ నగర్, రామ్మూర్తి నగర్ తదితర ప్రాంతాలను మంగళవారం ఉదయం అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానికంగా జరుగుతున్న పారిశుధ్య పనులను కమీషనర్ పర్యవేక్షించి అధికారులు, సిబ్బందికి వివిధ సూచనలు జారీ చేశారు. తడి, పొడి చెత్తను వాహనాల ద్వారా ఇళ్ల నుంచి మాత్రమే సేకరించాలని, వీధుల్లో వ్యర్థాలు వేస్తున్న ప్రాంతాలను గుర్తించి స్థానికులను హెచ్చరించాలని సూచించారు. వీధుల్లో వ్యర్థాలు వేయకుండా అవగాహన కల్పించి పారిశుధ్య నిర్వహణకు ప్రజలంతా సహకరించేలా చర్యలు తీసుకోవాలని కమీషనర్ ఆదేశించారు. డ్రైను కాలువల పూడిక తీత సిల్టును ఎప్పటికప్పుడు తొలగించి పరిసరాలను శుభ్రంగా ఉంచాలని, దోమల వ్యాప్తి లేకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులను కమీషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఆరోగ్యశాఖాధికారి, శానిటరీ సూపర్‌వైజర్లు, సచివాలయం కార్యదర్శులు పాల్గొన్నారు.

## మైనింగ్ లీజు భూములు విజిలెన్స్ బృందం పరిశీలన



**సైదాపురం, సెప్టెంబరు 26, ప్రభాతవార్త** మండల పరిధిలోని పొక్కందల గ్రామంలో ఉన్న సర్వే నెంబరు 95లో మైనింగ్ లీజు పొందిన వారికి హద్దుల విషయంలో ఉన్న వివాదానికి సంబంధించి నెల్లూరు విజిలెన్స్ ఎస్పీ కే.రాజేశ్వర్‌రెడ్డి ఆయన బృందం, అదే విధంగా రెవెన్యూ, మైనింగ్ శాఖ అధికారులు జాయింట్‌గా సర్వే నిర్వహించి లీజు భూముల హద్దులను మంగళవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనింగ్ అధికారి శ్రీనివాస్ కుమార్, విజిలెన్స్ సీఐ సుధాకర్‌రెడ్డి, విజిలెన్స్ ఏజీ సుబ్బయ్య, జిల్లా సర్వేయర్ శేషగిరిరావు, మండల సర్వేయర్ హజరత్తయ్య, మైనింగ్ యాజమాన్యం పాల్గొన్నారు.

## శాసనమండలి నూతన కమిటీల్లో ఎమ్మెల్సీచంద్రశేఖర్‌రెడ్డి ప్రాతినిధ్యం



**నెల్లూరు,సెప్టెంబరు25 ప్రభాతవార్త-విద్య** ఆంధ్రప్రదేశ్ శాసనమండలి నూతనంగా ఏర్పాటుచేసిన 7 కమీటీల్లో రెండు కమిటీలకు తూర్పురాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ప్రాతినిధ్యం వహించనున్నారు. కమిటీ ఆన్‌రూల్స్, కమిటీ ఆన్ డెవలప్మెంట్ ఆఫ్‌తెలుగు లాంగ్వేజ్ అండ్ కల్చర్ కమిటీల్లో చంద్రశేఖర్‌రెడ్డికి చోటు కల్పిస్తూ ప్రభుత్వం మంగళవారం జిఓను జారీ చేసింది. నగరానికి చెందిన పర వ్వతరెడ్డి మండలి కమిటీల్లో ఎంపిక కావటం పట్ల పలు ఉపాధ్యాయ, విద్యార్ధి సంఘ నాయకులు, పుర ప్రముఖులకు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా పర్వతరెడ్డి మాట్లాడుతు తనకు ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి జగన మోహన్‌రెడ్డికి దన్యవాదాలు తెలిపారు. తనపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని ఆయన పేర్కొన్నారు.

**హైస్కూల్ ప్లస్ విద్యార్థులకు మధ్యాహ్నబోజనం ఏర్పాటుచేయ్యాలి:** శాసనమండలి సమావేశాల్లో ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ఉపాధ్యాయ, విద్యార్థుల సమస్యలపై మాట్లాడారు. పాఠశాల విద్యార్థులకు జగనన్న గోరుముద్ద పథకం ద్వారా అందిస్తున్న పౌష్టికాహారం మాదిరిగానే హైస్కూల్ ప్లస్, ఇంటర్మీడియట్ విద్యార్థులకు కూడా ఈ పథకాన్ని అమలు చేయ్యాలని కోరారు. రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో 1500మందికిపైగా కాంట్రాక్ట్‌అధ్యాపకులువిధులు నిర్వహిస్తున్నారని, వారిలో 1000మందికిపైగా అన్నీ అర్హతలు ఉన్నాయని, వారికి ప్రాధాన్యత నిచ్చి రెగ్యులర్ చేయ్యాలని కోరారు. 3600 కొత్త యూనివర్శిటీ ఉద్యోగాల్లో కాంట్రాక్టు వారిని మినహాయించి, మిగిలిన పోస్టులను నోటిఫికేషన్ ద్వారాబర్తీ చేయ్యాలన్నారు. ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యతను ఇస్తున్న తరుణంలో ఇంటర్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు కొనుగోలు చేసే క్రమంలో కొద్దిమేర ఇబ్బందులకు ఎదుదర్కొంటున్నారని, గతంలో విద్యార్థులకు టిటిడి ఉచితంగా పుస్తకాలు పంపిణీ చేసేదని, దీనిని ప్రభుత్వం పరిశీలించాలని సూచించారు.

## ఉత్సాహంగా సాగుతున్న ఎస్‌జిఎఫ్ క్రీడాపోటీల ఎంపికలు



**నెల్లూరు,సెప్టెంబరు26 ప్రభాతవార్త-విద్య** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆద్వర్యంలో నగరంలోని స్థానిక ఏసీసుబ్బారెడ్డి క్రీడాప్రాంగణంలో నిర్వహిస్తున్న జిల్లా క్రీడా జట్ల ఎంపికలను రెండవరోజైన మంగళవారం ఉత్సాహంగా కొనసాగాయి. కబడ్డీ, టెన్నీకాయిట్, రగ్బీ, వెయిట్ లిఫ్టింగ్, బాక్సింగ్, త్రోబాల్, లెన్నీస్, తైక్వాండో, తదితర పోటీల్లో ఎంపికలు నిర్వహించిన ఉత్తమ ప్రతిభ కనపరిచిన వారిని జిల్లా జట్లకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి ఎన్.విజయ, అద్యక్ష్య కార్యదర్శులు ఎన్.ప్రభాకర్‌రెడ్డి, థామస్‌పీటర్, ప్రధానోపాధ్యాయులు కె.లీలాకుమార్, జెడీ ఫిజికల్ డైరెక్టర్ ప్రసాద్‌రెడ్డి,వ్యాయామ ఉపాధ్యాయులు, నియోజకవర్గ కో ఆర్డినేటర్స్ తదితరులు పాల్గొన్నారు.

## మాతా శిశు మరణాల నివారణపై శ్రద్ధ వహించాలి



**నెల్లూరు అర్బన్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త** మాతా శిశు మరణాలు జరగకుండా తల్లీ బిడ్డ ఆరోగ్యంపై వైద్యులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ వైద్యులకు సూచించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో మాతా శిశు మరణాలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గర్భిణీలు, చిన్న పిల్లలు ఆరోగ్య భద్రతపై వైద్యులు బాధ్యతాయుతంగా పనిచేయాలని, రోగి పరిస్థితి విషమంగా ఉన్నప్పుడు ఎక్కువ ఆసుపత్రులకు రెఫర్ చేయకుండా ఒకేసారి సరైన ఆసుపత్రికి రెఫర్ చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. పీహెచ్‌సీ నుంచి సీహెచ్‌సీకి, సీహెచ్‌సీ నుంచి ఏరియా ఆసుపత్రికి, ఏరియా ఆసుపత్రి నుంచి జీజీహెచ్‌కు రెఫర్ చేసేక్రమంలో వైద్యం సకాలంలో అందక ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందని, ఇలాంటి విషాధ ఘటనలు జరగకుండా వైద్యులు మానవీయ కోణంలో ఆలోచన చేసి ఏ ఆసుపత్రికి రెఫర్ చేస్తే రోగి పరిస్థితి నయమవుతుందో గుర్తించి సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకోవాలని కోరారు. సురక్షితమైన కాన్పులు జరిగేలా అవసరమైన అన్ని వైద్య పరీక్షలు ప్రతి నెల చేస్తూ ఏదైనా ఇబ్బంది ఉంటే ముందుగానే గుర్తించి చికిత్స అందించాలని సూచించారు. అనంతరం మాతా శిశు మరణాలకు సంబంధించి పీహెచ్‌సీల వారీగా సమీక్ష నిర్వహించి కారణాలు అడిగి తెలుసుకున్నారు. డీఎంహెచ్ఓ పెంచలయ్య, డీసీహెచ్ఎస్ రమేష్ నాథ్, జీజీహెచ్ సూపరింటెండెంట్ సిద్దా నాయక్, ఐసీడీఎస్ పీడీ హేనా సుజన్, వైద్యులు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## మిగిలిన సీట్ల భర్తీకి అడ్మిషన్లు

**కావలి రూరల్, సెప్టెంబరు 26 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం రుద్రకోటలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నందు 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి మిగిలిపోయిన సీట్ల భర్తీకి స్పాట్ అడ్మిషన్ల నోటిఫికేషన్ రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ వారు జారీ చేయడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుశీల్‌కుమార్ ప్రియ తెలిపారు.అక్టోబరు 3వ తేది కావలి రుద్రకోటలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు జరుగుతాయని తెలిపారు. పాలిసెట్ ఎంట్రన్స్ రాసి అర్హులై కౌన్సిలింగ్‌కు హాజరుకాని వారు, ఎంట్రన్స్‌లో క్వాలిఫై కాని వారు, పదవ తరగతి ఉత్తీర్ణులైన అభ్యర్థులందరూ అర్హులని ఆయన తెలిపారు. వివవరాలకు 9949022772, 8309434196 సెల్ నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

## ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పించడమే జగనన్న ఆరోగ్య సురక్ష ఉద్దేశం





**కోవూరు, సెప్టెంబరు 26 ప్రభాతవార్త :** ప్రజలకు ఆరోగ్యం పట్ల చైతన్యం కలిగించడంతో పాటు ఆరోగ్య సమస్యను ముందుగానే గుర్తించి ఒక్క రూపాయి కూడా ఖర్చు లేకుండా వారికి ఆరోగ్య భద్రత కల్పించడమే జగనన్న ఆరోగ్య సురక్ష ప్రధాన ఉద్దేశమని అన్నారు. కోవూరు మండలం పడుగుపాడు గ్రామ సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఈ నెల 30వ తేది నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులను నిర్వహిస్తున్న నేపథ్యంలో ముందుగా పైలెట్ ప్రాజెక్టుగా పడుగుపాడు విలేజ్ హెల్త్ క్లినిక్‌లో ఈ జగనన్న సురక్ష క్యాంపును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా తొలి విడతగా వలంటీర్లు, జగనన్న ఆరోగ్య సురక్ష, ఆరోగ్యశ్రీపై ప్రతి ఇంటికి వెళ్లి అవగాహన కలినపంచే కార్యక్రమాన్ని చేపడుతున్నారన్నారు. రెండవ విడతలో సీహెచ్‌వో , ఏఎన్ఎం, ఆశా కార్యకర్త ప్రతి ఇంటికి వెళ్లి ఏడు రకాల పరీక్షలు నిర్వహించి అవసరమైన వారిని జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులకు తీసుకువచ్చి వారికి వైద్యుల పర్యవేక్షణలో వైద్యసేవలను, మందులను అందజేయడం జరుగుతుందన్నారు. అవసరమైన వారికి ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ హాస్పిటల్‌కు రెఫర్ చేసి మరింత మెరుగైన సేవలు అందించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. విద్య, వైద్యానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ముఖ్యంగా ప్రతి ఒక్కరికీ ఆరోగ్య భద్రత కల్పించాలనే ఉద్దేశంతో నిర్వహిస్తున్న ఈ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని జిల్లాలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. పడుగుపాడులో నిర్వహించిన పైలెట్ ప్రాజెక్టు శిబిరంలో 500 టోకెన్లను జారీ చేయడం జరిగిందని, ఇద్దరు స్పెషలిస్ట్ వైద్యులు, ఇద్దరు మెడికల్ ఆఫీసర్ల ద్వారా ప్రజలకు వైద్య సేవలు అందజేయడం జరిగిందన్నారు. అంతకుముందు ఆయన హెల్ప్‌డెస్క్, స్పాట్ సర్వే కౌంటర్, ల్యాబ్ టెస్టింగ్ కైంటర్, కంటి వైద్య పరీక్షలు, మందుల పంపిణీ కౌంటర్‌ను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి, కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పెంచలయ్య, నియోజకవరనగ ప్రత్యేకాధికాని నుడా వైస్ చైర్మన్ బాపిరెడ్డి, జిల్లా ఎయిడ్స్, టీబీ, నియంత్రణాధికారి డాక్టర్ ఎస్‌కే ఖాదర్‌వలి, జిల్లా పంచాయతీ అధికారి సుస్మితారెడ్డి, ఎంపీడీవో శ్రీహరి, తహసీల్దార్ పద్మజ, గ్రామ సర్పంచ్ లక్ష్మీనారాయణ, డీఎల్‌డీప డైరెక్టర్ దినేష్‌రెడ్డి, ఎంపీపీ టి. పార్వతి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, ఉప సర్పంచ్ అహ్మద్, జలజీవన్ మిషన్ చైర్మన్ భాస్కర్‌రెడ సీడీపీవో జ్యోతి, పంచాయతీ కార్యదర్శి కృష్ణమూర్తి, ఆరోగ్య సిబ్బంది, ఏఎన్ఎంలు , ఆశాలు ఉన్నారు.

## మర్రిపాడులో త్వరలో జగనన్నకు చెబుదాం కార్యక్రమం



**మర్రిపాడు, సెప్టెంబర్26,ప్రభాతవార్త:** మర్రిపాడు మండల రెవెన్యూ కార్యాలయాన్ని మంగళవారం జిల్లా జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్ సందర్శించారు. అధికారులతో పలు రెవెన్యూ సమస్యలపై చర్చించారు. ఈసందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మండల పరిధిలో రీసర్వే నిర్వహిస్తున్న సింగనపల్లి, డిసిపల్లిలను సందర్శించారు. ఏ ఒక్క రైతుకు నష్టం కలుగకుండా రీసర్వే చేయాలన్నారు. త్వరితగతిన సర్వే పూర్తి చేసేందుకు ముమ్మర చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. మండల కేంద్రానికి ఫ్యామిలీ సర్టిఫికేట్ కొరకు వచ్చిన వ్యక్తితో ఆయన మాట్లాడుతూ ప్రతి పనినిఇ సచివాలయంలో చేయించుకోవాలనిఅందుకే సచివాలయ వ్యవస్థను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ఈ వ్యవస్థను అందరూ ఉపయోగించుకోవాలన్నారు. త్వరలో మర్రిపాడు మండల కేంద్రంలో జగనన్నకు చెబుదాం(స్పందన)కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తామని సమస్యలున్నవారు పరిష్కరించుకోవాలనానరు. జిల్లాకు రాలేని ప్రతి ఒక్కరిని దృష్టిలో ఉంచుకొని మండలంలో గ్రీవెన్స్‌డే ఏర్పాటు చేస్తున్నామన్నారు. గ్రీవెన్స్‌లో వచ్చిన ప్రతి సమస్యకు త్వరితగతిన పరిషాకరం చూపాలని ఆదిశగా చర్యలు చేపడతున్నటు ఆయన తెలిపారు. రైతులకు గిటుట్బఆటు ధరలు అందేలా చూస్తామన్నారు. సచివాలయంలో రెవెన్యూ సమస్యలతోపాటు సంక్షేమ పథకాలు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, సచివాలయాలకు వచ్చిన వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ అనిల్‌కుమార్‌యాదవ్ , ఆర్ఐ సురేంద్ర, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## నవంబరు 20నాటికి ఫైనల్ ఆర్‌ఓఆర్ పక్రియ పూర్తికి చర్యలు



**నెల్లూరు అర్బన్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త** రీ సర్వేకు సంబంధించి మండలాల వారీగా నిర్దేశించిన లక్ష్యాలను సాధించి ఈ సంవత్సరం నవంబరు 20వ తేదీ నాటికి ఫైనల్ ఆర్ఓఆర్ పక్రియ పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ రెవెన్యూ, సర్వే ల్యాండ్ రికార్డ్స్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ హరినారాయణన్, జాయింట్ కలెక్టర్ ఆర్.కూర్మనాథ్‌తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రెవెన్యూ డివిజనల్ అధికారులు, అన్ని మండలాల తహశీల్దార్లు, రీసర్వే డిప్యూటీ తహశీల్దార్లు, మండల సర్వేయర్లు, వీఆర్వోలు, విలేజ్ సర్వేయర్లతో సమావేశమై రీ సర్వే, రెవెన్యూ అంశాల పురోగతిపై సమీక్షించి పలు సూచనలు ఆదేశాలు ఇవ్వడమైంది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రీ సర్వే పక్రియను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. రీ సర్వే పక్రియపై రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను ప్రతి స్టేజిలో ఖచ్చితంగా పాటించినట్లయితే రీ సర్వే పక్రియలో ఎలాంటి పొరపాట్లు రావన్నారు. ఈ సంవత్సరం నవంబరు 20వ తేదీ నాటికి ఫైనల్ ఆర్ఓఆర్ పక్రియ పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్, రెవెన్యూ, సర్వే అధికారులను ఆదేశించారు. ప్రణాళిక బద్ధంగా పనిచేసి ఈ లక్ష్యాన్ని సాధించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రతి రోజు ఆయా మండల స్థాయి సర్వే టీము సిబ్బంది అందరూ ఫీల్డ్‌లో ఉన్నారా లేదా అని పరిశీలించడంతో పాటు వారు రోజు వారీ లక్ష్యాలను సాధిస్తున్నారా లేదా రెవెన్యూ డివిజనల్ అధికారులు, మండల తహశీల్దార్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రీ సర్వే పక్రియలో స్టేజీ వారీగా విలేజ్ బౌండరీ, ప్రభుత్వ, అటవీ భూముల బౌండరీ, గ్రౌండ్ ట్రూతింగ్‌కి సంబంధించి రోజు వారీ లక్ష్యాలు నిర్దేశించడం జరుగుతుందని, నిర్దేశించిన లక్ష్యాలను సాధించకపోతే చర్యలు తప్పవన్నారు. పెండింగ్‌లో ఉన్న స్టోన్ ప్లాంటేషన్ పక్రియ కూడా పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రౌండ్ ట్రూతింగ్ సమయంలోనే కరెక్షన్స్, మ్యుటేషన్స్ పనులు పూర్తి చేసుకోవాలన్నారు. జేసీ లాగిన్‌లో ఎక్కువ శాతం మార్పులు, చేర్పులకు సవరణ చేయాల్సి వస్తే వీఆర్వో, విలేజ్ సెక్రటరీల మీద చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నిర్దేశించిన గడువులోపు అన్ని మండలాల్లో ఫైనల్ ఆర్ఓఆర్ పూర్తి చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ రెవెన్యూ అంశాలపై సమీక్షిస్తూ, వీఆర్ఓలు, విలేజ్ సర్వేయర్లు బాధ్యతతో పనిచేసి ప్రజలకు, రైతులకు సంబంధించిన భూ సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో 18 మండలాల నుండి మాత్రమే కొత్త అసైన్‌మెంట్ కొరకు ప్రతిపాదనలు రావడం జరిగిందని, 2019 సంవత్సరం నుంచి ఇప్పటి వరకు స్పందన కార్యక్రమంలో గాని, జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో గాని అసైన్‌మెంట్ చేయాలని వచ్చిన దరఖాస్తుల వివరాలను గ్రామాల వారీగా, మండలాల వారీగా జాబితా రూపొందించాలని తహశీల్దార్లను ఆదేశించారు. అర్హులైన వారీగా జాబితా రూపొందించాలని తహశీల్దార్లను ఆదేశించారు. అర్హులైన లబ్దిదారుల వివరాలను ఆన్‌లైన్ నందు అప్‌లోడ్ చేయడంలో తక్కువ పురోగతి సాధించాడని, పెండింగ్‌లో ఉన్న లబ్దిదారుల వివరాలను త్వరితగతిన అప్‌లోడ్ చేసేలా తహశీల్దార్లు చర్యలు తీసుకోవాలన్నారు. సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడీ హనుమాన్ ప్రసాద్, మండలాల నుండి రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహశీల్దార్లు, వీఆర్వోలు, విలేజ్ సర్వేయర్లు పాల్గొన్నారు.

## దసరా నాటికి జగనన్న కాలనీలు సిద్ధం చేయండి



**నెల్లూరు కార్పొరేషన్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త** జగనన్న కాలనీ లేఅవుట్లలో నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి దసరా పండుగ నాటికి గృహాలను సిద్ధం చేయాలని అధికారులను నగర పాలక సంస్థ కమీషనర్ వికాస్ మర్మత్ ఆదేశించారు. స్థానిక వెంకటేశ్వరపురం లేఅవుట్ బిట్-2 జగనన్న కాలనీ నిర్మాణ పనుల పురోగతిపై హౌసింగ్ విభాగం, నగర పాలక సంస్థ అధికారులతో కార్పొరేషన్ కార్యాలయంలో డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలామ్ సమావేశ మందిరంలో మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ వందశాతం నిర్మాణ పనులు పూర్తయిన గృహాలను వెంటనే లబ్దిదారులకు అందజేయాలని సూచించారు. రూఫ్ నిర్మాణం పూర్తయిన గృహాలకు పొదుపు పథకం ద్వారా వడ్డీ లేని రుణాన్ని అందించి, ఫినిషింగ్ పనులను పూర్తి చేయాలని సూచించారు. ప్రస్తుత గృహ నిర్మాణ పరోగతిని లబ్దిదారులకు ప్రత్యక్షంగా చూపించి, తదుపరి మొత్తాలను చెల్లించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు కమీషనర్ సూచించారు. జగనన్న కాలనీ లేఅవుట్లలో అవసరమైన మంచినీటి కుళాయిలు, కనెక్షన్లు, విద్యుత్ మీటర్ల ఏర్పాటు, రోడ్ లెవలింగ్ పనులు, పెయింటింగ్, ఇతర నిర్మాణాలు వంటి మౌలిక సదుపాయాలు, ఇతర వసతులను కల్పించి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, కాంట్రాక్టర్లు, అధికారులను కమీషనర్ ఆదేశించారు. సచివాలయ అమెనిటీస్ కార్యదర్శులు పూర్తి స్థాయిలో జగనన్న కాలనీల నిర్మాణ పనులను పర్యవేక్షించాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామని కమీషనర్ హెచ్చరించారు. అదే విధంగా స్థానిక కాలనీ నిర్మాణ సమయం నుంచే ప్రజలకు అందుబాటులో ఉండేలా బస్సు రవాణా సౌకర్యం కల్పించాలని కమీషనర్ సూచించారు. విద్యుత్, వీధి దీపాలు, సీసీ కెమెరాలు, మంచినీరు, డ్రైన్లు, రోడ్డు మార్గాలు, పచ్చదనం, ఆహ్లాదకరమైనటువంటి వాతావరణం, మౌలిక సదుపాయాలను కల్పించి లబ్దిదారులకు గృహాలను కేటాయించాలని కమీషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మెప్మా పీడీ రవీంద్ర, హౌసింగ్ కార్పొరేషన్ పీడీ నాగరాజు, డీఈ సీఎమ్ఎమ్, సీఓలు, సచివాలయ అమెనిటీస్ కార్యదర్శులు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

## మైనింగ్ అనుమతిపై ప్రజాభిప్రాయ సేకరణ




**సైదాపురం, సెప్టెంబరు 26, ప్రభాతవార్త** మండల పరిధిలోని పెరుమాళ్ళపాడు గ్రామంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకటనారాయణమ్మ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి సమక్షంలో మైనింగ్ అనుమతిపై మంగళవారం ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ మాట్లాడుతూ పెరుమాళ్ళపాడు గ్రామంలోని సర్వే నెంబరు 677పీలో ఓపెన్‌క్రాస్ట్ పద్దతిలో 7,407 హెక్టార్ల విస్తీర్ణంలో మైనింగ్ నిర్వహించేందుకు శ్రీశివసాయి మైన్స్, మినరల్ వారు ప్రభుత్వ అనుమతుల కొరకు దరఖాస్తు చేయగా ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రజల అభిప్రాయాన్ని సేకరించి ప్రభుత్వానికి నివేదికలు పంపడం జరుగుతుందని అన్నారు. అందుకు అనుగుణంగా మైనింగ్ అనుమతులు ప్రభుత్వం ద్వారా ఇవ్వనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ రాజశేఖర్, తహశీల్దార్ శ్రీనివాసులు, మైనింగ్ యాజమాన్యం ప్రతాప్‌రెడ్డి, ఎన్జీవోలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉదయగిరి జిల్లాను చేసేందుకు చేయిచేయి కలుపుదాం



**సీతారామపురం సెప్టెంబర్ 26 ప్రభాతవార్త** సీతారామపురం జిల్లాలోనే మెట్టప్రాంతం అయిన ఉదయగిరి ప్రాంతం అభివృద్ధి చెందాలంటే ఉదయగిరి జిల్లా కావాలని ఉదయగిరి జిల్లా సాధన సమితి అద్యక్షులు డాక్టర్ వేణుగోపాల్ ప్రధాన కార్యదర్శి దస్తగిరి అహ్మద్ తెలిపారు. ఉదయగిరి జిల్లా సాధనకు సహకరించాలని సోమవారం సాయంత్రం సీతారామపురం మండలంలోని పోలంగారిపల్లి గ్రామంలో ఉదయగిరి జిల్లా సాధన సమితి ఆద్వర్యంలో జరిగిన రచ్చబండ కార్యక్రమంలో నేతలు కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా సాధనన సమితి అద్యక్షులు డాక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతు అనాధిగా ఉదయగిరి ప్రాంతం వెనుకబడి ఉందని ఈ ప్రాంత ప్రజలు జీవన స్థితి గతులు చాలా దారుణంగా ఉన్నాయని ఇక్కడ ప్రజల జీవన పరిస్థితులు బాగుపడలాంటే ఉదయగిరి జిల్లా సాధన ఒకటే మార్గమన్నారు. ఉదయగిరి జిల్లా అయితే అన్ని రకాల సదుపాయాలు వస్తాయని విద్య,వైద్యం,రవాణా సౌకర్యాలు ఉపాధీ అవకాశాలు అన్ని మెరుగుపడి ప్రజల జీవితాలు బాగుపడతాయని చెప్పారు. అంతే కాకుండా గతనాలుగు సంవత్సరాల నుండి ఉదయగిరి ప్రాంతంలో జిల్లా ఉద్యమాన్ని ప్రారంభించి ర్యాలీలు నిర్వహించడం పోస్టుకార్డు ఉద్యమాన్ని నిర్వహించడం నిరహారదీక్షలు చేయడం ప్రజా ప్రతినిదులను కలిసి విజ్ఞాపన పత్రాలను అందించడం ప్రజలకు అవగాహన కల్పించి ఉదయగిరి జిల్లా ఉద్యమానికి వెన్నుదన్నుగా నిలబడి సపోర్టు చేయమని కోరడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా ప్రజలందరి చేత విజ్ఞాపన పత్రం మీద సంతాకాలు చేయించి ముఖ్యమంత్రికి పంపించడం జరిగిందని చెప్పారు. మన రాష్ట్రంలో ని 13 జిల్లాలను26 జిల్లాలు గా చేసేటప్పుడు మన ప్రాంతానికి అన్యాయం జరిగిందని జిల్లాలు చేయడం వల్ల మన ఏవిధంగా లాభం లేదని మూడు జిల్లా కేంద్రాలు అయిన నెల్లూరు,కడప, ప్రకాశం, ఏటు చేసిన 150 కిలోమీటర్ల దూరంలో ఉన్నటువంటి ఉదయగిరిని జిల్లా చేస్తేనే అన్ని సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా సాధన కమీటి ప్రధాన కార్యదర్శి దస్తగిరి అహ్మద్,కార్యదర్శి షేక్ ఖాదర్‌భాషా,పోలంగారిపల్లి సర్పంచ్ ముత్తూరు వెంకటసుబ్బయ్య, గ్రామస్తులు పాల్గోన్నారు.

## ఎమ్మెస్సార్ డిగ్రీ కళాశాలలో సిపిఆర్‌పై అవగాహన



**కావలి, సెప్టెంబరు 26 ప్రభాతవార్త** కావలి పట్టణంలోని ఎమ్మెస్సాఆర్ డిగ్రీ కళాశాలలో మంగళవారం ఎన్ఎస్ఎస్ విద్యార్థులకు నెల్లూరు మెడికవర్ ఎమర్జెన్సీ డిపార్ట్‌మెంట్ హెడ్ డాక్టర్ కృష్ణ ఆధ్వర్యంలో సిపిఆర్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుండెపోటు కారణంగా పడిపోయిన వ్యక్తికి సిపిఆర్ ఎలా చేయాలి, తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. స్పృహలో లేని, పల్స్‌లేని వ్యక్తిని నాలుగు నిమిషాల లోపు సిపిఆర్ చేసి బ్రతికించవచ్చుని, సమయం వృధా చేస్తే బ్రెయిన్ డెడ్ అయి ప్రాణం కోల్పోతారని తెలిపారు. ప్రతి ఒక్కరు సిపిఆర్‌పై అవగాహన కలిగి వుండాలని తెలిపారు. సమయానికి హాస్పిటల్‌కు చేర్చాలని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ కృష్ణ చైతన్యను కళాశాల సిబ్బంది శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కిరణ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు అనురాధ, హుస్సేన్, సిబ్బంది, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ కవర్ల వాడకంపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలి



**బిట్రగుంట, సెప్టెంబరు 26 ప్రభాతవార్త** ప్లాస్టిక్ కవర్ల వాడకంపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఎపిసిఆర్‌పియఫ్ బాధ్యులు కోరారు. ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం(ఎపిసిఆర్‌పియఫ్) రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఉదయ్‌కుమార్ ఆదేశాల మేరకు బోగోలు మండల టీం మంగళవారం బోగోలు, విశ్వనాధరావుపేట ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మండల ఉపాధ్యక్షుడు బాలరాజు, కన్వీనర్ జయానందంలు మాట్లాడుతూ ప్లాస్టిక్ సంచుల వాడకంపై నిషేధం వున్నా కూడా ఇప్పటికీ వాడుతున్నారని తెలిపారు. దీనివల్ల పర్యావరణానికి, మానవాళికి, జంతువులకు ప్రమాదకరమని తెలిపారు. విశ్వనాధరావుపేటలో విచ్చలవిడిగా కుప్పలు పోసి అక్కడే తగలబెడుతున్నారని దీని వల్ల వాయుకాలుష్యమై రోగాల బారినపడి ఇబ్బందులు పడే ప్రమాదం వుందన్నారు. అధికారులకు ఇవి కనపడటం లేదా అని ప్రశ్నించారు. వెంటనే అధికారులు స్పందించి ప్లాస్టిక్ వాడకంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కావలి డివిజన్ ఉప కార్యదర్శి అవినాష్,బాషా తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా రీలే దీక్షలు



**రాపూరు,సెప్టంబరు26ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ జాతియ ఆధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అక్రమ అరెస్ట్‌ను నిరసిస్తూమంగళవారం రాపూరులో తెలుగుదేశం పార్టీ నాయకులు రిలే నిరాహార దీక్షలను నిర్వహించారు. వెంకటగిరి మాజీ ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో మండల టిడిపి ఆధ్యక్షుడు దందోలు వెంకటేశ్వర రెడ్డి పర్యవేక్షణలోఈ దీక్షలను పార్టీ నేతలు చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును రాజకీయ కక్షలతో అక్రమ కేసులు బనాయించి అన్యాయంగా జైలుకు పంపినట్లు కురుగోండ్ల రామకృష్ణ ఆరోపించారు. ఇప్పటికైనా బాబు పైన నమెదు చేసిన కేసులను తొలగించి ఆయనను వెంటనే విడిపించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ దీక్షలలో రాపూరు మండల తెలుగుదేశం పార్టీ ఆధ్యక్షుడు దందోలు వెంకటేశ్వర రెడ్డి, తిరుపతి పార్లమెంట్ ఉపాధ్యక్షుడుకోండ్లపూడి రాఘవ రెడ్డి, రాష్ట ఎస్‌సిసెల్ కార్యదర్శి పచ్చిగళ్ల రత్నం, తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి నువ్వుల శివ రామకృష్ణ,రాపూరు పట్టణ పార్టీ ఆధ్యక్షుడు ఎదోటి కోటి, మాజీ ఏయంసీ చైర్మన్ కండే రమణయ్య, మాజీ సోసైటీచైర్మన్ బత్తిన శ్రీహరి రెడ్డి,రాపూరు తెలుగుమహిళా ఆధ్యక్షురాలు రమణమ్మ, జనసేన వీరమహిళ కోండాపురం కస్తూరి, పెద్ద ఎత్తున టిడిపి,జనసేన కార్యకర్తలు పాల్గోన్నారు.

# పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలంటూ సిపిఎం ఆందోళన




**నెల్లూరు,సెప్టెంబరు26 ప్రభాతవార్త–విద్య** పెంచిన విద్యుత్ చార్జీలను తగి ్గంచాలని కోరుతూ మంగళవారం సిపిఎం పార్టీ నగరశాఖ ఆద్వర్యంలో చిన్నబజారు నుండి జెండావీధి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నగర కార్యదర్శి శ్రీనివాసులు మాట్లాడుతు పెంచిన విద్యుత్ చార్జీలను తగి ంచాలని డిమాండ్ చేస్తూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నేడు నగరంలోని స్థానిక గాంధీబొమ్మ సెంటర్ నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ఆందోళణ చేపట్టనున్నామని తెలిపారు. ఇదులో తమ పార్టీ జాతీయ నాయకులు బివి రాఘవులు పాల్గొననునా ్నరని పేర్కొన్నారు. ఈ వైకాపా ప్రభుత్వ హయాంలో కరెంటు చార్జీలు భారీగా పెంచారన్నారు. దీంతో సామాన్యులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ట్రూఅప్‌చార్జీలు, సర్దుబాటు చార్జీలు, తదితర పేర్లతో వినియోగదారులకు నిలువునా దోచేస్తునా ్నరని ఆరోపించారు.

ప్రజా ఇబ్బందులు, సమస్యలను ప్రభుత్వాలకు తెలిపేందుకు ఉద్యమాలు చేస్తే అక్రమంగా కేసులుపెట్టి, అరెస్టులు చేయటం దారణమన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఇటువంటి సిగ్గుమాలిన చర్యలు మానుకోవాలని ప్రజా హితం కోసం పెంచిన చార్జీలు తగి ్గంచాలని కోరారు. నేడు నిర్వహించనున్న మహా దర్నాలో అందరూ పాల్గొని విజయవంతం చేయ్యాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలోనాయకులు నాగేశ్వరరావు, సూర్యనారాయణ, బిపీ నరసింహ, శ్రీనివాసులురెడ్డి, ఫయాజ్, బసవయ్య, మాల్యాద్రి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# పంటపాలెం తూర్పు వీధిలోని విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు



**ముత్తుకూరు,సెప్టెంబర్26,ప్రభాతవార్త** వినాయకచవితి సందర్భంగా ముత్తుకూరు మండలం పంటపాలెం పంచాయతీలోని తూర్పు వీధిలో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరున్ని 9రోజుల పాటు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 9వ రోజు నిమజ్జనం సందర్భంగా పూలు,పండ్లతో అలంకరించా రు.మండలంలో ఎన్నడూ లేని విధంగా వినాయకుడి విగ్రహాన్ని పూలు,పండ్లతో ప్రత్యేకంగా ఉభయదాతలు అలంకరించారు.ఈ ఊరేగింపును వీక్షించేందుకు మండలంలోని ప్రజలు భారీగా తరలి వచ్చారు.ప్రత్యేక పూజల అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించిన భక్తులు విఘ్నేశ్వరుడిని శోభాయమానంగా పూలు,పండ్లతో ఆలంకరించిన ఉభయ కర్తలను ఆశీర్వదించారు.ఉభయదాతలు పార్లపల్లి కుషినంద్ రెడ్డి, పార్లపల్లి దిలీప్‌కుమార్‌రెడ్డి,పార్లపల్లి రామచంద్రారెడ్డి,బొబ్బా పరందామరెడ్డి,బొబ్బా గౌతమ్‌రెడ్డి,అంబటి హేమంత్ రెడ్డి,రామయణం హితేష్ తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్షతో మరింత మెరుగైన వైద్యం



**మర్రిపాడు,సెప్టెంబర్26,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రజలందరిఆరోగ్య రక్షణ లక్ష్యంగా వైఎస్ జగన్మో హన్‌రెడ్డి ప్రభు త్వం ప్రారంభించిన విప్లవాత్మక ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని మంగళవారం మండలంలోని చిలకపాడు సచి వాలయంలో జెసిఎస్ కన్వీనర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా జెసిఎస్ కన్వీనర్ సిద్ధంరెడ్డి మో హన్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో ని ప్రజలకు మరింత మెరుగైన వైద్యసేవలందించేందుకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని చేపట్టిందని ఇంటింటికి వెళ్ళి అవగాహన కల్పించి ప్రాథమిక పరిక్షలతో ఆరోగ్య సమస్యలను గుర్తించడంతోపాటు వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి స్పెషలిస్ట్ డాక్టర్లు , పిహెచ్‌సి డాక్టర్లు, ఇతర వైద్య సిబ్బంది ద్వారా చికిత్సలు, మందులను ఉచితంగా అందించబోతోందన్నారు. ఎవరైనా రోగులకు అవసరమైతే ప్రభుత్వాసుపత్రులు, ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రులకు రిఫర్‌చేసి వైద్య చికిత్సలు చేయించనుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు అక్టోబర్ 15నుంచి ఈకార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖచర్యలు చేపట్టిందని, ఆరోగ్య సమస్యలకు స్పెషల్ చికిత్స , స్పెష లిస్ట్ డాక్టర్ల ద్వారా చికిత్స అందించడమే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమ ధ్యేయమని చిలకపాడు ప్రజ లందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. గ్రామ వాలంటీర్లు ఇంటింటికి వెళ్ళి ఆరోగ్య రక్షణపై అవగాహన కల్పి స్తారని , ఆరోగ్యక్ష కరపత్రాన్ని పంపిణీచేసే సేవలను వివరిస్తారనానరు. వైఎస్ఆర్ విలేజ్ క్లినిక్ పరిధిలో ని గృహాలను ఏఎన్ఎంలు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు, సందర్శిస్తారన్నారు. సచివాలయ సిబ్బంది, వైద్యసిబ్బంది, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

# పోతిరెడ్డిపాలెంలో మట్టి అక్రమరవాణాలను అరికట్టాలి



**కోవూరు సెప్టెంబర్26 ప్రభాతవార్త** కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం నది పక్కన ఉన్న భూముల నుండి మట్టిని వైకాపా నాయకులు అక్రమంగా తరలిస్తున్నారని, దీనిని తక్షణం అరికట్టాలని జనసేన పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి గునుకుల కిషోర్ డిమాండ్ చేశారు. మంగళవారం పోతిరెడ్డిపాలెంలో మట్టిన తరలిస్తున్న ప్రాంతాన్ని ఆయన ఆపార్టీ నాయకలతో కలిసి సందర్శించారు. ప్లకార్డును ప్రదర్శించి మట్టి అక్రమ తవ్వ కాలను అరికట్టాలని కోరా రు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతు ఈ వైకాపా ప్రభుత్వ హ యాంలో దోచుకునేందుకు కాదేదీ అనర్హం అన్న చందంగా పరిస్థితి తయారైందన్నారు. ఇసుక, గ్రావెల్, చెరువులు, బోరంబోకు భూములు, ఇలా పంచబూతాలను దోచుకుని అక్రమంగా అమ్మేసుకుటున్నారన్నారని వాపోయారు. నది పక్కన ఉన్న పోరంబోకు స్థంలో మట్టిని యదేచ్ఛగా తవ్వి రోజుకు 50నుండి 60 ట్రాక్టర్లద్వారా తరలిస్తున్నారని ఆరోపించారు. స్థానిక వైకాపా నాయకులు ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి అంటూ బాహాలంగా మాట్లాడుతుండటం అధికారుల అలసత్వానికి ప్రత్యక్ష నిదర్శనమన్నారు. గతంలో వచ్చిన వరదల్లో ఈ ప్రాంతం పూర్తిగా కొట్టుకు పోయిందని, ఈ మట్టిని తరలించట ద్వారా రానున్న రోజుల్లో మళ్లీ వరద ప్రభావానికి గురి అయ్యేఅవకాశాలు ఉన్నాయన్నారు. స్థానిక ఎమ్మెల్యే దీనిని చూస్తు ఊరుకోవటం చూస్తుంటే అనేక అనుమానాలకు తావిస్తుందని, ఈ వైకాపా నాయకులు సమాజం పట్ల బాధ్యత, అదికారులు అంటే భయం, చట్టాలంటే గౌరవం లేకుండా ఉన్నాయని, ఇటువంటి వారికి రానున్న ఎన్నికల్లో ప్రజలు బుద్ధిచెప్పాలకి కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రశాంత్‌గౌడ్, హేమచం ద్ర, షాజహాన్,శ్రీను, వర్షన్, కార్తీక్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## పత్తిపాటి వరలక్ష్మిని పరామర్శించిన మాలేపాటి



**కావలి రూరల్, సెప్టెంబరు 26 ప్రభాతవార్త** కావలి పట్టణానికి చెందిన పత్తిపాటి రమేష్ సతీమణి పత్తిపాటి వరలక్ష్మి అనారోగ్యం సరిగా లేక నెల్లూరు అపోలో వైద్యశాలలో చికిత్స పొంది ఇంటి వద్ద తీసుకుంటున్న విషయం తెలుసుకుని టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు మంగవారం వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాలేపాటితో పాటు టిడిపి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఏగూరి చంద్రశేఖర్, నేతలు కావేటి చిన్నకోటయ్య, మంచాల ప్రసాద్, నేలపాటి మాల్యాద్రి, మంద నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కోనలో నృసింహుని పవిత్రోత్సవాలకు అంకురార్పణ





**పెంచలకో(రాపూరు),సెప్టంబరు26ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారి పవిత్రోత్సవాలకు మంగళవారం సాయంత్రం అంకురార్పణ నిర్వహించారు. ఇందులో బాగంగా స్వామి వార్లకు అనుజ్ఞ,విశ్వక్సేనారాధన, అంకురార్పణ, శ్రీవార్లకు స్నపన తిరుమంజనం(అభిషేకం), శ్రీవారి పవిత్రముల సమర్పణ, శ్రీవారి పవిత్రముల ప్రతిష్ట, ఆదివాస హోమం, వంటి కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు, వేదపండితులు శాస్త్రోక్తంగా వేదమంత్రోచ్ఛారణలతో నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామి,అమ్మవార్లను దర్శించుకోని పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావలసిన భోజన వసతి ఏర్పాట్లు ఆలయ సహాయక కమీషనర్ కోవూరు జనార్ధన్ రెడ్డి, ఇతర సిబ్బంది పర్యవేక్షించగా స్వామి వారి పూజా కార్యక్రమాలను ఆలయ ప్రధానార్చకులు రామయ్య స్వామి, పెంచలయ్యస్వామి,లతో పాటు అర్చక స్వాములు శశి స్వామి, వినోద్ స్వామి, మధు స్వామి, తదితరులు పర్యవేక్షించారు. నేడు కోనలో శ్రీవారి హుండీ లెక్కింపు పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారి హుండ లెక్కింపు కార్యక్రమం బుదవారం ని ర్వహించనున్నట్లుఆలయ సహాయక కమీషనర్ తెలి పారు. ఉదయం 8 గంటలకు స్వామి వారి ఆస్థాన మండపంలో ఈ లెక్కింపు నిర్వహిచనున్నట్లు ఆయన తెలిపారు.

## పోలీస్ నిర్బంధానికి అంగన్వాడీ వర్కర్లు నిరసన

**కావలి, సెప్టెంబరు 26 ప్రభాతవార్త** కావలి ఉదయగిరి బ్రిడ్జి సెంటర్‌లో మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో పోలీస్ నిర్బంధాన్ని నిరసిస్తూ అంగన్వాడీ వర్కర్లు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకుడు పసుపులేటి పెంచలయ్య మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్త పిలుపు మేరకు అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 25వ తేది చలో అమరావతి పిలుపు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి వెళ్లకుండా పోలీసులు ముందస్తు నోటీసులు ఇవ్వకుండా బెదిరింపులకు దిగడం బాధాకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు, సిఐటియు నాయకులు పాల్గొన్నారు.



## మా పార్టీ నేతను విమర్శించే హక్కు నీకెక్కడిది



**బిట్రగుంట, సెప్టెంబరు 26 ప్రభాతవార్త** కావలి నియోజకవర్గ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కు మార్‌రెడ్డిని విమర్శించే దమ్ము, ధైర్యం నీకెక్కడిదని పిఎస్‌ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పసుపులేటి సుధాకర్‌పై మండల వైసిపి కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మండల పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. బోగోలులో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అరెస్ట్‌కు నిరసనగా చేపట్టిన ర్యాలీలో పిఎస్‌ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పసుపులేటి సుధాకర్ ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డిని, రాష్ట్ర ప్రభుత్వాన్నివిమర్శించడాన్ని తీవ్రంగా ఖండిస్తు న్నామన్నారు. ఎదుట వారిని విమర్శించే ముందు తాము ఎంత నీతిమంతులో ఆచితూచి మాట్లాడాలన్నారు. జెండా, అజెండా లేని నీవు ఏ పార్టీ నుంచి పోటీ చేస్తావో, ఏ పార్టీ నుంచి నీకు టికెట్ వస్తుందో నీకే తెలియదన్నారు. అటువంటి వ్యక్తి అయిన నీవు రెండు సార్లు శాసనసభ్యుడుగా విజయం సాధించి నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా నూటికి నూరు శాతం కైవసం చేసుకున్న ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్‌రెడ్డిపై వ్యక్తిగత దూషణ సరికాదన్నారు.మేము మాట్లాడితే గ్రామంలో కూడా తిరగలేని పరిస్థితి ఎదురవుతుందన్నారు. నీవు కొనుగోలు చేసిన పొలాలను రియల్ ఎస్టేట్‌గా మార్చి గ్రావెల్ ఎవరి అనుమతి తీసుకొని ప్రభుత్వానికి ఎంత చెల్లించావో తెలపాలన్నారు. నీవు గ్రావెల్ తోలుకుంటే సక్రమమా, ఇతరులు తోలుకుంటే అక్రమమా అని నిలదీశారు. సమావేశంలో నాగులవరం సొసైటీ అధ్యక్షులు సుంకే మాల్యాద్రినాయుడు, పార్టీ సీనియర్ నేతలు టి.పెంచలయ్య, టి.రమణయ్యనాయుడు, పత్రి అంకులయ్య, ఉప్పాల మాచర్ల, పాశం రవీంద్రబాబు, ఎ.కె.సుందర్‌రాజ్, నాయబ్ రసూల్, మేకల సాల్మన్‌రాజు, పాపన మల్లారెడ్డి, దాసరి సురేష్, పోతల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ సరుకులు సకాలంలో పంపిణి చేయాలి



**సంగం సెప్టెంబర్ 26 ప్రభాతవార్త** సంగం తహసిల్దారు కార్యాలయంలో తహసిల్దారు నాగరాజు, సివిల్ సప్లయ్ డిప్యూటి తహసిల్దారు మురళీ మండలంలోని డీలర్లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా తహసిల్దారు నాగరాజు డీలర్లకు పలుసూచనలు చేశారు. రేషన్ డీలర్లు లబ్దిదారులకు సకాలంలో ఎండియూ ఆపరేటర్ల ద్వారా సరుకులు పంపిణీ చేయాలని సూచించారు. రేషన్ డీలర్లు సమస్యలు ఏమైనా ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకొని రావాలని ఆయన సూచించారు. ప్రతినెల డీలర్లతో ,ఎండియూ ఆపరేటర్లతో సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు.మండలంలోని రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## వరికోతలను పరిశీలించిన టెక్నికల్ అసిస్టెంట్ మేనేజర్



**సంగం సెప్టెంబర్ 26 ప్రభాతవార్త** సంగం మండలంలో సివిల్‌సప్లైస్ టెక్నికల్ అసిస్టెంట్ మేనేజర్ లక్ష్మీనారాయణ వరికోతలను పరిశీలించారు. రైతులతో ధాన్యం అమ్మకాల గురించి మాట్లాడారు. మండలంలోని రాంపు,మర్రిపాడు గ్రామాల సమీపంలో రహదారిపైన పోసి వున్న ధాన్యం రాశులను ఆయన పరిశీలించారు. ధరల వివరాల గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. రైతులు మండలంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ఆత్మకూరు పట్టణంలో జగనన్న ఆరోగ్య సురక్ష



**ఆత్మకూరు,సెప్టెంబర్26,ప్రభాతవార్త:** ఆత్మకూరు పట్టణంలోని 12,13,14 వార్డుల్లో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యులు డాక్టర్ అస్మా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె పలువురికి బిపి, షుగర్ టెస్ట్‌లు చేశారు . అక్టోబర్ 12న అర్బన్ హెల్త్ సెంటర్‌లో మెగా క్యాంప్ నిర్వహిస్తారని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ తిరుపతమ్మ, హెల్త్ సూపర్‌వైజర్ సుధాకర్, ఎఎన్ఎం నూర్జహాన్, ఆశవర్కర్ వరలక్ష్మి, వాలంటీర్లు భవాని, కవిత తదితరులుపాల్గొన్నారు.

## విద్యార్థులకు జ్ఞాన నిర్మాణం చేయాలి



**కోవూరు, సెప్టెంబరు 26 ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు ఉపాధ్యాయులు జ్ఞాన నిర్మాణం చేయాలని , ఇదే శాశ్వతమైనదని డైట్ ప్రిన్సిపాల్ రమేష్ అన్నారు. కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహిస్తున్న కాంప్లెక్స్ స్థాయి సమావేశాలను ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పాఠాన్ని భాగాహార పద్ధతిలో బోధిస్తే అది వారి మనస్సులో నాటుకుపోతుందన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసేలా బోధన సాగాలన్నారు. విద్యార్థి యొక్క ఉపరితల స్థాయిలో ఉపిశీలిస్తే విద్యార్థి యొక్క మనోగతం పూర్తిగా అవగతం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నరసింహమూర్తి, ఉపాధ్యాయులు ఉన్నారు.

## రాష్ట్ర స్థాయి క్రీడలకు జెబి విద్యార్థులు ఎంపిక

**కావలి రూరల్, సెప్టెంబరు 26 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి క్రీడలకు కావలి జవహర్ భారతి కళాశాల విద్యార్థులు ఎంపికయ్యారు. వాలీబాల్‌కు విక్రమ్, గిరి, సాయి, హ్యాండ్‌బాల్‌కు కీర్తన, అఖిల,స్విమ్మింగ్‌కు కీర్తన, రేవతిలు, ఖోఖోకు రేవతి, సౌమ్య, తిరుమల ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

## నూతన సాంకేతిక పద్ధతులపై మరింత అవగాహన



**కోవూరు, సెప్టెంబరు 26 ప్రభాతవార్త :** ఇంజనీరింగ్‌లో వస్తున్న నూతన సాంకేతిక పద్ధతులపై విద్యార్థులు మరింత అవగాహన చేసుకోవాల్సిన అవసరం ఉందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్ అన్నారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ నైపుణానయభివృద్ధి సంస్థ సీఎస్ఈ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిక్షణా తరగతులు మంగళవారం ముగిశాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యార్థులకు ఇటువంటి అవగాహన సదస్సులను తరచుగా నిర్వహించి వారిలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీఎస్ఈ విభాగాధిపతి వి. గాయత్రి, సమన్వయకర్త వి. భారతి, కె. బాలకృష్ణ, ఐఏసీసీ విభాగాధిపతి డాక్టర్ పి. చక్రపాణి, అధ్యాపకులు, సిబ్బంది ఉన్నారు.

## ఎన్ని అడ్డంకులు సృష్టించినా విడుదలవ్వడం ఖాయం



**నెల్లూరు సెప్టెంబర్ 26, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు జైలు నుంచి బయటలకు రాకుండా ఉండాలని, ఎన్ని అడ్డంకులు సృష్టించినా ఆయన విడుదలవ్వడం ఖాయమని తెలుగుదేశం పార్టీ రూరల్ నాయకుడు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రూరల్ నియోజకవర్గంలోని ఆమంచర్ల గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా బాబుతో నేను కరపత్రాలను గిరిధర్‌రెడ్డి పంచుతూ అక్రమ అరెస్టుకు సంబంధించిన వివరాలను స్థానికులకు వివరించారు. ఈ సందర్భంగా గిరిధర్‌రెడ్డి మాట్లాడుతూ తెలుగుజాతి కీర్తిని ప్రపంచ నలుమూలల చాటిచెప్పిన వ్యక్తి చంద్రబాబన్నారు. అలాంటి అన్యాయంగా జగన్ కావాలనే జైలుకు పంపేదాకా కుట్రలు చేశాడన్నారు. ఏదిఏమైనా త్వరలోనే చంద్రబాబు జైలు నుండి విడుదల అవుతాడన్నారు. ఈ కార్యక్రమంలో మలినేని వేణునాయుడు, వాక వెంకటేశ్వర్లు నెట్టెం చిరంజీవినాయుడు, నంబూరు వెంకటరమణమ్మ, సాదినేని వెంకటేశ్వర్లు, అల్లాబక్షు, ఆమంచర్ల సర్పంచ్ కందుకురు రమణమ్మ, దాసరి అశోక్, నెట్టెం భాస్కర్‌రావు, గుడి రఘురామయ్య, నంబురు పిచ్చినాయుడు, మురళి, గాలి వెంకటేశ్వర్లు, మలినేని వెంగబాబు, నాని, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాబు విడుదలవ్వాలని జలదీక్ష చేపట్టిన ధర్మవరం



**నెల్లూరు సెప్టెంబర్ 26, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు వెంటనే జైలు నుండి విడుదల కావాలని, రాష్ట్ర బీసీసెల్ ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు పెన్నానదిలో దిగి జలదీక్ష చేపట్టారు. మంగళవారం నగరంలోని గుప్తా పార్కు సెంటర్ నుండి పెన్నానది వరకు 3కిలోమీటర్లు పాదయాత్రగా బయలుదేరి పెన్నానదిలో జలదీక్ష చేశారు. ఈ సుబ్బారావు మాట్లాడుతూ మేము సైతం బాబు కోసం, సైకో పోవాలి సైకిల్ రావాలంటూ నినాదాలు చేస్తూ బాబు వెంటనే విడుదలవ్వాలని చేయాలని నినాదాలు చేశారు. అనంతరం శివలింగానికి ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో 108 నియోజకవర్గాల్లో వైసీపీని చిత్తుగా ఓడించిన టీడీపీని చూసి భయంతో జగన్ చంద్రబాబుని అరెస్టు చేయించాడని ఆరోపించారు. అక్రమ అరెస్టు చేసినా ఇప్పటి వరకు ఎలాంటి ఆకేసులో ఎలాంటి ఆధారాలు లేవన్నారు. చంద్రబాబు చేయని తప్పుని ఒప్పుకోవాలని ఆయనను ఒప్పించాలని చూస్తున్నారన్నారు. కనుచూపు మేరకు న్యాయం కనిపించనప్పుడు ఇక యుద్ధమే అని చెప్పిన లాయర్ సిద్ధార్థ్‌లూథ్రా మాటలను స్ఫూర్తిగా తీసుకుని రాబోయే ఎన్నికల్లో ఈ అరాచక వైసీపీ పార్టీకి ప్రజలందరూ జగన్ రాజకీయాలకి సమాధి కట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బండి ప్రసాద్, సిద్ధకళాచారి, డాక్టర్ ధర్మవరం గణేష్‌కుమార్, ఎనిక్కపాటి చెంగయ్య, కేసీ భాస్కర్, అద్దంకి చంద్ర, వీరమల్లు చంద్ర, సుదా, కోటపాటి రాజ, పూంగవనం శివ, కంచి క్రిష్ణ, సాయిక్రిష్ణ, బల్లోల చంద్ర, రత్నం, రాజు తదితరులు పాల్గొన్నారు.

## బాబుకి బెయిలు రావాలని పొర్లుదండాలు

**నెల్లూరు సెప్టెంబర్ 26, ప్రభాతవార్త-వైద్యం** జైలులో ఉన్న తెలుగుదేశం పార్టీ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి వెంటనే బెయిలు రావాలని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు బీసీ సెల్ అధ్యక్షుడు కప్పిర శ్రీనివాసులు, నగర మహిళా అధ్యక్షురాలు కప్పిర రేవతిలు నగరంలోని సంతపేటలో ఉన్న ఆంజనేయస్వామి గుడిలో మంగళవారం పొర్లుదండాలు పెట్టి, 101 కొబ్బరి కాయలు కొట్టారు. చంద్రబాబునాయుడు పేరు మీద ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో సైకోపాలనకు చరమగీతం పాడే రోజులు దగ్గర పడ్డాయన్నారు. బాబుపై మోపిన కేసులో ఎలాంటి అవినీతి చేసినట్లు రుజువులు లేవన్నారు. కావాలనే చంద్రబాబుని జైల్లో ఉంచాలని జగన్ అక్రమ కేసును నమోదు చేయించి జైలు పెట్టించాడని వారు ఆరోపించారు. 50వ డివిజను నాయకులు కుమారు, విష్ణు, అక్బర్, అనిల్, వాసునాయుడు, కిషోర్, మధు, నరేంద్ర, ముజీబ్, సాయి, రాబిన్, ఇజ్రాయిల్, రమేష్‌రెడ్డి, సుధీర్, వాణి, మాధురి, ఆశా, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఆగ్రహాన్ని తట్టుకోలేరు



**నెల్లూరు సెప్టెంబర్ 26, ప్రభాతవార్త-వైద్యం** చంద్రబాబుని వెంటనే విడుదల చేయకపోతే ప్రజా ఆగ్రహాన్ని ప్రభుత్వం చవిచూడవలసి వస్తుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి హెచ్చరించారు. మంగళవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో మాజీమంత్రి పొంగూరు నారాయణ ఆదేశాలతో, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహారదీక్షలు 14వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా కోట్లాదిమంది ప్రజలు చంద్రబాబు కోసం మేమున్నామంటూ ముందుకు రావడం సంతోషకరమన్నారు. చంద్రబాబు విషయంలో ప్రధాని నరేంద్రమోదీ రాజకీయాలు చేయవద్దని కోరారు. తమ నాయకుడిని వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రంలో జరిగే తీవ్ర పరిణామాలకి వైసీపీ బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. అనంతరం దీక్షలో పాల్గొన్న నాయకులకు, కార్యకర్తలకు జ్యూస్ ఇచ్చి దీక్షని విరమింపచేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి హయాత్‌బాబా, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి ముప్పాళ్ళ విజేతరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి కువ్వారపు బాలాజీ, నగర అధ్యక్షుడు మామిడాల మధు, తాళ్ళపాక అనూరాధ, కాకర్ల తిరుమలనాయుడు, అంచూరి శ్రీనివాసులునాయుడు, వాణిజ్య విభాగం కార్యదర్శి గ్రంధి శ్రీధర్, పొత్తూరి శైలజ, కొమారి విజయమ్మ, బివి లక్ష్మి, ఆకుల హనుమంతురావు, పసుపులేటి మల్లికార్జున, గుత్తా అన్నపూర్ణ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## పేద మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ

**కావలి రూరల్, సెప్టెంబరు 26 ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో అక్టోబరు 2వ తేదిన గాంధీ జయంతిని పురస్కరించుకొని పెన్షనర్ల సంఘం కార్యాలయంలో పేద మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు కావలి తాలూకా పెన్షనర్ల సంఘం అధ్యక్షులు ఆకుల రమణయ్య తెలిపారు. ఈ ఉచిత కుట్టు శిక్షణా శిబిరాన్ని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ప్రారంభిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి ఆర్డీవో వి.కె.శీనానాయక్ పాల్గొంటారని తెలిపారు. కుట్టు శిక్షణలో పాల్గొనే మహిళలు 99852373 49,9963357705 సెల్ నెంబర్లకు ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

**డాక్యుమెంట్ పోయినది**

SPSR నెల్లూరు జిల్లా, జలదంకి గ్రామము, మండలం సయ్యద్ బాదుల్లా తండ్రి రసూల్ సాహెబ్ (లేట్) కు సంబంధించిన సర్వే నెం. 773/1 లో 12 1/2 అంకణముల ఒరిజినల్ ఇంటి స్థలం డాక్యుమెంట్ కావలి నుండి జలదంకి కి వెళ్ళుచుండగా మార్గ మధ్యములో పోయినది. ఎవరికైనా దొరికినయడల క్రింది సెల్ నెంబరుకు తెలియజేయగలరు.
సయ్యద్ బాదుల్లా, సెల్: 9640015093

## ఘనంగా ఎనెల్ మొదటి వార్షికోత్సవం



**నెల్లూరు సెప్టెంబర్ 26, ప్రభాతవార్త-వైద్యం** రూరల్ నియోజకవర్గ పరిధి వనంతోపు సెంటర్ సమీపాన ఉన్న ఎనెల్ ఆసుపత్రిలో ఆ ఆసుపత్రి మొదటి వార్షికోత్సవ వేడుకలను ఆసుపత్రిలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆ ఆసుపత్రి చైర్మన్ కుంకాల ధశరథ నాగేంద్రప్రసాద్ యాదవ్, ఆ ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్, ప్రముఖ కార్డియాలజిస్ట్ కులారి నాగేంద్రప్రసాద్‌లు ఈ సందర్భంగా భారీ కేకును కట్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ త్వరలోనే ఆరోగ్యశ్రీని కూడా అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. సామాన్యులకు సైతం కార్పొరేట్ వైద్యాన్ని తాము అందుబాటులోకి తీసుకురావడమే కాకుండా, కార్పొరేట్ వైద్యాన్ని కూడా పేదలకు అందించడమే మా లక్ష్యమన్నారు. గత ఏడాది సెప్టెంబర్ 26వ తారీఖున ఆసుపత్రిని ప్రారంభించడం జరిగిందన్నారు. అన్ని సదుపాయాలను మెరుగుపరుచుకుంటూ నేటిలో అన్ని వసతులను అందుబాటులోకి తెచ్చామన్నారు. ఎమర్జెన్సీ, క్రిటికల్ కేర్ విభాగాలతోపాటు, అత్యున్నతమైన వైద్యాన్ని అందించే ఆసుపత్రుల్లో ఒకటిగా ఇప్పటికే తమ ఆసుపత్రి పేరు గడించిందన్నారు. ఇప్పటికే 1000కిపైగా గుండె ఆపరేషన్లను విజయవంతంగా పూర్తి చేశామన్నారు. ఈ ఆసుపత్రి ఈ స్థాయికి రావడానికి సహకరించిన జిల్లా ప్రజలకు, మా వైద్యులు, సన్నిహితులకి పేరుపేరునా వారు ధన్యవాధాలు తెలుపుతున్నామన్నారు. ఆ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ జి ప్రణీత్, బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పలమాల శ్రీహరిరావు, సెంటర్ హెడ్ ఆర్‌విఎస్ఎస్ రవికుమార్, పి హరితకుమారి, పి నితీష్, షేక్ షఫీ, గిరిమహేష్ యాదవ్, రేడియాలజిస్ట్ డాక్టర్ తేజస్వీని డాక్టర్ పి హరికృష్ణ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కరపత్రాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి



**నెల్లూరు సెప్టెంబర్ 26, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనను తెలియచేస్తూ నగరంలోని 41వ డివిజనులో అరుంధతిపాళెంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ స్కిల్ డెవలప్‌మెంటు విద్యార్థులకు శిక్షణ, కళాశాలలకు అందుకు సంబంధించిన కేసులో ఎలాంటి అవినీతి జరగలేదని తేటతెల్లం అయినా, ఇప్పటి వరకు బెయిలు ఇవ్వకపోగా రిమాండును పొడిగించడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## భూరీ సర్వేతో భూ సమస్యలు పరిష్కారం

**సీతారామపురం సెప్టెంబర్ 26 ప్రభాతవార్త** భూ రీసర్వేలో ప్రజలు భూ సమస్యలు పరిష్కారం అవుతాయని తహసిల్దారు ఎం.వి.కె సుధాకర్‌రావు తెలిపారు. మంగళవారం మండలంలోని దేవిశెట్టిపల్లి రెవిన్యూ పరిధిలో భూ సర్వే కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు రెవిన్యూ పరంగా సమస్యలు ఎదుర్కొంటున్న ప్రజలుభూ సమస్యలను పరిష్కరించుకోవచ్చునని ఆయన సూచించారు.ఈకార్యక్రమంలో సర్వేయర్ శ్రీకాంత్, రెవిన్యూ సిబ్బంది పాల్గోన్నారు.

## సచివాలయం తనిఖి చేసిన ఎంపిడిఓ

**సీతారామపురం సెప్టెంబర్ 26 ప్రభాతవార్త** సీతారామపురం మండలంలోని అయ్యవారిపల్లి సచివాలయంను ,సింగారెడ్డిపల్లి సచివాలయం ను ఎంపిడిఓ రంగ సుబ్బరాయుడు ఆకస్మికంగా తనిఖి చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతుసిబ్బంది సమయపాలన పాటించాలని డ్రస్‌కోడ్ ఫైటింగ్ చేయాలని రిజిష్టర్ అబ్‌డేషన్ తప్పనిసరిగా చేయాలని సూచించారు. ప్రజల సమస్యలు పరిష్కరించే విషయంలో అందుబాటులో ఉండాలని నిర్లక్ష్యంగా ఉండరాదని చెప్పారు.ఈకార్యక్రమంలో ఇఒపిఆర్‌డి భార్గవి, సచివాలయ సిబ్బంది పాల్గోన్నారు.

## 455 రోజులుగా నిర్విరామంగా పేదల ఆకలి తీరుస్తున్న సిద్దు



**కావలి, సెప్టెంబరు 26 ప్రభాతవార్త** ఒక రోజు కాదు, రెండు రోజులు కాదు 455 రోజుల నుండి నిర్విరామంగా కావలి ఏరియా వైద్యశాల వద్ద పవనన్న అన్నంబండి ద్వారా ప్రతి రోజు వందల మంది పేదల ఆకలి తీరుస్తున్న జనసేన పార్టీ నాయకులు యం.వి.సిద్దు అందరి ప్రశంసలు అందుకుంటున్నారు. 455 రోజులుగా ప్రతి నిత్యం ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా కావలి, పరిసర ప్రాంతాల నుండి వైద్యం కోసం కావలి ఏరియా ప్రభుత్వ వైద్యశాలకు వస్తున్న అవ్వాతాతలకు,దివ్యాంగులకు, గర్భిణీలకు, చిన్నారులకు, యాచకులకు, ఉపాధి కూలీలను అడిగి మరి భోజనం పెడుతూ సిద్దు అందరి మన్ననలు పొందుతున్నారు.

## ఉపాధి పనులపై సామాజిక తనిఖీ ప్రజావేదిక



**సైదాపురం, సెప్టెంబరు 26, ప్రభాతవార్త** మండల కేంద్రమైన సైదాపురం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మంగళవారం మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన పనులపై సామాజిక తనిఖీ ప్రజా వేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా పీవో సుజాత మాట్లాడుతూ 2022-23 సంవత్సరంలో ఐదు కోట్ల నిధులతో చేపట్టిన పనులపై సామాజిక తనిఖీ నిర్వహించగా రూ.38.102లు రికవరి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ శ్రీహరి, డీఈఓ సురేష్‌బాబు, అంబుడ్స్‌మెన్ వెంకటరెడ్డి, క్యూసి వేణుగోపాల్‌రెడ్డి, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, ఏపీవో చంద్రయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## మా నాన్న దగ్గరకు వెళ్లం.... అమ్మమ్మదగ్గరే ఉంటాం



ఉదయగిరి సెప్టెంబర్ 26 ప్రభాతవార్త ఉదయగిరి మండలం సర్కిల్ ఇనస్పెక్టర్ వి .గిరిబాబును మండల పరిధిలోని అప్పసముద్రం గ్రామానికి చెందిన ఇద్దరు చిన్నపిల్లలు సిఐని కలవడం జరిగింది. హైదరాబాద్‌లో కొద్ది రోజుల క్రితం తమ తల్లిని తమ తండ్రి కొట్టి చం పారని తల్లిలేని పిల్లలమైన మమ్మల్ని హైదరాబాద్‌కు మరలా తీసుకొని వేళ్లేందుకు మాతండ్రి మా అమ్మమ్మ ను బెదిరిస్తున్నారని ఆ చిన్నారులు సిఐకి తెలిపారు. అక్కడకు తీసుకొని వెళ్లి మమ్మల్ని ఏమైన చేస్తాడేమోనని భయంగా ఉందని వారు కన్నీటి పర్యంతం అయ్యారు. చిన్నారుల మాటలకు చెలించిన సిఐ చిన్నారుల తండ్రికి ఫోన్ చేసి ఏదైనా సమస్య ఉంటే ఉదయగిరి స్టేషన్‌కు రావాలని సూచించారు. పిల్లల్ని భయపడవద్దు మీకు నేనుఉన్నానంటు వారికి భరాసా ఇచ్చారు. అనంతరం వారు తినుబండారాలు, కొని గిపిట్లు అందజేశారు.

## రైలులో నుంచి జారిపడి వ్యక్తి మృతి



బిట్రగుంట, సెప్టెంబరు 26 ప్రభాతవార్త విజయవాడ డివిజన్ పరిధి లోని శ్రీ వెంకటేశ్వరపాళెం-బిట్రగుంట రైల్వే స్టేషన్ మధ్య అప్‌లైన్‌లో ప్ర యాణిస్తూ ప్రమాదవశాత్తు రైలులో నుంచి పడి అప్‌లైన్, 3వ లైన్ మ ధ్యలో 211-35 కి.మీ.మధ్య గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు జిఆ ర్‌పి ఎస్ఐ అరుణకుమారి తెలిపారు. మృతుడి వయసు 45 నుండి 55 సంవత్సరాల మధ్య వుందని నలుపు రంగు కల్గిన టీషర్ట్, ఆకుపచ్చ లుంగీ ధరించి వున్నాడని అతని వద్ద ఎలాంటి ఆధారాలు లేవని ఆచూకి తె లిస్తే తమకు సమాచారం అందించాలని ఆమె కోరారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి శవపరీక్ష నిమిత్తం కావలి ఏరియా వైద్యశాలకు తరలిం చినట్లు ఆమె తెలిపారు.

## మన్నెమాల, బాలాజీలను ఎందుకు అరెస్ట్ చేయలేదు

కావలి రూరల్, సెప్టెంబరు 26 ప్రభాతవార్త ఓ మహిళ తనను ఇబ్బంది పెడుతున్నారని కావలి ఎయంసి మాజీ చైర్మన్, వైసిపి బహిష్కృత నేత మన్నెమాల సుకుమార్‌రెడ్డి, ఆయన మేనల్లుడు బాలజీలపై కావలి రూరల్ స్టేషన్‌లో ఫిర్యాదు ఇచ్చి 40 గంటలైనా ఎందుకు అరెస్ట్ చేయలేదని భారతీయ జనతా పార్టీ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు పద్మావతి శ్రీదేవి ప్రశ్నించారు. కావలి టీచర్స్ కాలనీలో నివసించే ఓ మహిళను మన్నెమాల సుకుమార్‌రెడ్డి మేనల్లుడు బాలాజీ అసభ్యపద జాలంతో మెసేజ్‌లు పెట్టి, కనిపించిన ప్రతి సారి తనతోసఖ్యతగా వుండాలని వత్తిడి చేస్తూ వేధిస్తుండేవాడని తెలిపారు. ఈ విషయాన్ని మన్నెమాల సుకుమార్‌రెడ్డికి ఆ మహిళ చెప్పిందన్నారు. ఆయన కూడా అసభ్యంగా తిట్టడంతో కావలి రూరల్ పోలీస్ స్టేషన్‌లో బాధిత మహిళ వారిపై ఫిర్యాదు చేసిందన్నారు. బాధిత మహిళ ఫిర్యాదు ఇచ్చి 40 గంటలైనా ఎందుకు అరెస్ట్ చేయలేదని కావలి రూరల్ సిఐని ఫోన్‌లో అడిగినట్లు తెలిపారు. ఆరు సంవత్సరాల క్రితం వరకు కూడా ఇలాంటి కేసులకు అరెస్టులు వుండేవని 7 సంవత్సరాల శిక్ష కాలంలోపు కేసులన్ని కూడా కేవలం కేసు నమోదు చేసి స్టేషన్ బెయిల్ ఇచ్చి చార్జ్‌షీట్ పెడతామని సిఐ చెప్పారని తెలిపారు. ఈ మహిళకు తప్పనిసరిగా న్యాయం జరిగేలా చూడమని సిఐని కోరానని తెలిపారు. మా విధి మేము సక్రమంగా నిర్వస్తామని ఇందులో పక్షపాతం వుండదని సిఐ చెప్పడంతో ఆయనకు ధన్యవాదాలు చెప్పినట్లు పద్మావతి శ్రీదేవి తెలిపారు. ఒక మహిళ తనకు కల్గిన ఇబ్బందికి భయకుండా ఫిర్యాదు ఇవ్వడం అభినందనీయమని తెలిపారు. గతంలో కూడా వీరిపై ఫిర్యాదు చేసినట్లు బాధితురాలు చెప్పిందని తెలిపారు. బాధిత మహిళకు కావలి మహిళా సంఘాలు అండగా వుండాలని కోరారు. బాధిత మహిళ చేసే పోరాటంలో తాను కూడా తోడై వుంటానని పద్మావతి శ్రీదేవి తెలిపారు.

## ఎయంసి చైర్మన్ మన్నెమాల, ఆయన అల్లుడు బాలాజీపై కేసు నమోదు

కావలి రూరల్, సెప్టెంబరు 26 ప్రభాతవార్త కావలి ఎయంసి మాజీ చైర్మన్, వైసిపి బహుష్కృనేత మన్నెమాల సుకుమార్‌రెడ్డి, ఆయన అల్లుడు బాలాజీపై కావలి రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు. కావలి టీచర్స్ కాలనీలో మాన్నెమాల, బాలాజీలు నివాసం వుంటున్న అపార్ట్‌మెంట్‌కు ప్రక్కన వుంటున్న ఓ మహిళ రూరల్ పోలీసులను ఆశ్రయించిందని పోలీసులు తెలిపారు. మాన్నెమాల, బాలాజీలు ఈవ్‌టీజింగ్ చేయడంతో పాటు అసభ్యంగా దూషించారని ఆ మహిళ ఫిర్యాదు చేసిందని తెలిపారు. రూరల్ ఎస్ఐ సుమన్ కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. గతంలో కూడా బాధిత మహిళ వారిపై ఫిర్యాదు చేసినట్లు తెలిసింది.

## జిల్లా స్థాయి అండర్-19 విభాగంలో ఎంపికైన శ్రీ చైతన్య విద్యార్థులు



కావలి, సెప్టెంబరు26 ప్రభాతవార్త జిల్లా స్థాయి అండ ర్-19 విభాగంలో వాలీబాల్, బ్యాట్మింటన్ పోటీలకు కావలి శ్రీ చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులు ఎం పికయ్యారు. వాలీ బాల్‌కు కె.దుర్గారావు, ఆవుల సాయి రాంలు, బ్యాట్మింటన్‌కు పల్లెకారు ఏక్నాధ్, డి.ముని ప్రకాష్‌లు ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ఫిజికల్ డైరెక్టర్ కె.వెంకటేశ్వర్లు, కళాశాల కర స్పాండెంట్ శ్రీకర్ల వెంకయ్య, డైరెక్టర్లు యం.కొండ య్య, పి.వి.ఎస్.ప్రసాద్, కళాశాల సల హాదారు నంద నవనం మధుసూదన్‌రావు, ప్రిన్సిపాల్ టి.వి.లు కోధర్‌లు ఎంపికైన విద్యార్థులను అభినం దించారు.

## జగనన్న మోడల్ పైలెట్ ప్రాజెక్టు విజయవంతం



కోవూరు, సెప్టెంబరు 26 ప్రభాతవార్త : కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీలో మంగళవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష మోడల్ పైలెట్ ప్రాజెక్టు విజయవంతం కావడంతో ఇటు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, అటు మండలస్థాయి అధికారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గత మూడు రోజులుగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, మండలస్థాయి అధికారులు సంయుక్తంగా క్యాంపు విజయవంతం అయ్యేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగింది. జిల్లా కలెక్టర్ సూచనల మేరకు ఈ శిబిరాన్ని ఒక ప్రత్యేక చాలెంజ్‌గా తీసుకుని విజయవంతం చేయడం పట్ల జిల్లా కలెక్టర్ కూడా వారిని అభినందించారు. ఒక ప్రణాళికాబద్ధంగా ఇద్దరు స్పెషలిస్ట్ వైద్యులు, ఇద్దరు పీహెచ్‌సీ డాక్టర్‌లు ప్రత్యేకంగా కంటి శిబిరాన్ని ఏర్పాటు చేసి 500 మంది పైగా రోగులకు వైద్యసేవలు అందించారు. ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఆశాలు, వలంటీర్లు, గ్రామ సచివాలయ ఉద్యోగులు, మహిళా పోలీసులు క్రమశిక్షణగా అధికారులు చెప్పిన సలహాలు, సూచనలు పాటిస్తూ ఈ శిబిరాన్ని పూర్తిస్థాయిలో విజయవంతం చేసేందుకు కృషి చేయడం పట్ల వారిని ఎంపీడీవో శ్రీహరి ప్రత్యేకంగా అభినందించారు.

## వైద్య పరీక్షలు నిర్వహించుకున్న జిల్లా అధికారులు



కోవూరు, సెప్టెంబరు 26 ప్రభాత వార్త : కోవూ రుమండలం పడుగుపాడు పంచాయతీలో మంగ ళవారం నిర్వహించిన ఈ జగనన్న ఆరోగ్య సు రక్ష శిబిరంలో కోవూరు నియోజ కవర్గ ప్రత్యే కాధికారి, నుడా వైస్ చైర్మన్ బాపిరెడ్డి, డీఎం హెచ్‌వో డాక్టర్ పెంచలయ్య తదితరులు బీపీ, షుగర్ పరీక్షలను నిర్వహించు కు న్నారు. జిల్లా ఎయిడ్స్, టీబీ, నియం త్రణాధికారి డాక్టర్ ఎస్‌కే ఖాదర్‌వలి, జిల్లా పంచాయతీ అధికారి సుస్మి తారెడ్డి, ఉన్నారు.

## ప్రజల ముంగిటకే వైద్యసేవలు ముఖ్యమంత్రి ఆశయం



కోవూరు, సెప్టెంబరు 26 ప్రభాతవార్త : ప్రజల ముంగిటికే మరింత మెరుగైన వైద్యసేవలు అందించాలన్న ప్రధాన ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఈ జగనన్న ఆరోగ్య సురక్ష పథకానికి శ్రీకారం చుట్టారని రాష్ట్ర వయవసాయ సలహా మండలి సభునయలు నిరంజన్ బాబురెడ్డి తెలిపారు. కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీలో మంగళవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్షలో ఆయన పాల్గొని వైఎస్సార్ కంటి వెలుగు కింద కంటి అద్దాలు నపంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ప్రభుత్వాలు విద్య, వైద్యంపై ఆశించిన మేర దృష్టి సారించిన దాఖలాలు లేవన్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గ్రామీణ స్థాయిలోని ప్రజలకు మరింత మెరుగైన సేవలను అందించాలనే ధ్యేయంతో ఇపనపటికే విలేజ్ హెల్త్ క్లినిక్‌లను ఏర్పాటు చేసి వారి ముంగిటికే వైద్య సేవలు అందిస్తున్నారన్నారు. ప్రస్తుతం మరోక అడుగు ముందుకు వేసి స్పెషలిస్ట్ వైద్యులచే ప్రజలకు కార్పోరేట్ స్థాయి వైద్యం అందించాలనే ఉద్దేశంతో ఈ జగనన్న ఆరోగ్య సురక్ష పథకానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఇటువంటి వైద్య శిబిరాలను ప్రజలు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి మేదస్సు నుంచి వెలువడిన ఇటువంటి పథకాలు ప్రజల హృదయాల్లో పూర్తిగా నాటుకుపోయాయయన్నారు. కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఏ పథకం ప్రవేశపెట్టినా అది ఒక చరిత్రే అన్నారు. వైద్య రంగంలో ఇప్పటికే విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి ప్రజలకు మరింత మెరుగైన వైద్యసేవలు అందించాలనే తపనతో ఇటువంటి మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ఇటువంటి అవకాశాన్ని ప్రజలు పూర్తి స్థాయిలో ఉపయోగించు కోవాలన్నారు. అనంతరం కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ టి.పా ర్వతి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, డీఎంహెచ్‌వో డాక్టర్ పెంచలయ్య, టీబీ, ఎయిడ్స్ నియంత్రణాధికారి డాక్టర్ ఎస్‌కే ఖాదర్‌వలి, డీపీవో సుస్మితారెడ్డి, ఎంఎ ీడీవో శ్రీహరి, డీఎల్‌డీఏ డైరెక్టర్ దినేష్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ లక్ష్మీనారాయణ, ఉప సర్పంచ్ అహ్మద్, జలజీవన్ మిషన్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

## జాతీయస్థాయి సిఎంఏ ఫలితాల్లో రావూస్ విద్యార్థుల ప్రతిభ





నెల్లూరు, సెప్టెంబరు26 ప్రభాతవార్త- విద్య నేడు విడుదలైన జాతీయస్థాయి సిఎంఏ ఫలితాల్లో నగరంలోని స్థానిక రావూస్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనపరిచి సత్తా చాటారు. సిఎంఏ ఫైనల్ ఫలితాల్లో ఎం.విన య్‌కుమా ర్‌జాతీయ స్థాయిలో 19వ ర్యాంకు, ఎం.రామ్ మోహన్ 37వ ర్యాంకు సాధించి జయకేతనం ఎగురవేశారు. వీరితో పాటూ మరో 26 మంది విద్యార్థులు ఉత్తీర్ణతను సాధించారు. ఈ సందర్భంగా స్థానిక కళాశాలలో విద్యార్థులకు అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. రావూస్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వై.కోటేశ్వరరావు ఈ సందర్భంగా మాట్లాడుతు తమవిద్యార్థులు జాతీయస్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించటం సంతోషదాయకమన్నారు. భవిష్యత్‌లో వీరు మరిన్ని ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. తమ విద్యా సంస్థల్లో విద్యార్థులకు అన్నీ రకాల పోటీ పరీక్షలకు అవసరమైయ్యే శిక్షణను ఇవ్వటం జరుగుతుందనితెలిపారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులకు పుష్పగుచ్చాలు అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ వై.శివసంకేత్, సిఈఓ శివారెడ్డి, ప్రిన్సిపాల్ అర్జున్‌సింగ్, విక్రమ్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## పాలబిల్లు వివాదం- ఒకరు మృతి



సీతారామపురం సెప్టెంబర్ 26 ప్రభాతవార్త సీతారామపురం మండలం లోని పండ్రంగి గ్రామం వద్ద పాలబిల్లు ఇవ్వలేదని ఇరువురు మధ్య జరిగిన తోపులాటలో పాలవ్యాపారి మూలమంచు వెంకటకృష్ణా (31) అనే యువకుడు కిందపడి తలకు బలమైన గాయం తగలడంతో వెంటనే ప్రభుత్వం వైద్యశాలకు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యసిబ్బంది తెలిపారు. సమాచారం అందిన వెంటనే ఎస్ఐ కె .కిషోర్‌బాబు మృతదేహాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతికి కారుకులైనా సింగాల వెంకటసుబ్బయ్య, జట్టిపోయిన రామయ్య, సింగాల రంగమ్మ, జట్టిపోయిన వెంకటసుబ్బమ్మలను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశామని ఎస్ఐ కిషోర్ బాబు తెలిపారు.

## ఆదర్శ గ్రామంగా పేడూరు



తోటపల్లిగూడూరు, సెప్టెంబరు 26, ప్రభాతవార్త మండలంలోని పేడూరు గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా గుర్తించి అవసరమైన సేవలు అందిస్తామని నెల్లూరు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ న్యాయమూర్తి కే.వాణి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక సచివాలయంలో తోటపల్లిగూడూరు ఎంపీడీఓ హేమలత అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గ్రామాలు ప్రశాంతంగా ఉండేందుకు తమ తమ హక్కులు బాధ్యతలు తెలుసుకోవాలని సూచించారు. అందరికి చేరువలో న్యాయ సేవాధికార సంస్థ ద్వారా సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. లోక్ అదాలత్ మధ్యవర్తిత్వం ద్వారా కేసులను త్వరితగతిన పరిష్కరించుకోవచ్చని సూచించారు. భారత రాజ్యాంగం ప్రాథమిక హక్కుల సివిల్ క్రిమినల్ కేసుల పరిష్కారం తదితర విషయాలపై న్యాయ సేవ ప్రతినిధులు కామేశ్వరి రోహిత్‌తో పాటు స్వచ్ఛంద సేవ సభ్యులు కవితారెడ్డి, మోడల్ విలేజ్ లీగల్ సెల్ ప్రతినిధి ఎం.సుబ్బారెడ్డి తమతమ సందేశాలతో వివరించారు. ఈ సమావేశంలో తహశీల్దార్ లావణ్య, సొసైటీ అధ్యక్షులు తూపిలి ఉదయకుమార్‌రెడ్డి, ఎస్సై జంపాని కుమార్, ఐటీడీఏ ఫీల్డ్ ఆఫీసర్ శ్రీనివాసులు, ఎంఈఓ-2 జయరాంరెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులురెడ్డి, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## చంద్రబాబును జైలుకు పంపడం జగన్ సైకో ఇజానికి నిదర్శనం



కావలి, సెప్టెంబరు 26 ప్రభాతవార్త మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని అరెస్ట్ చేసి జైలుకు పంపడం జగన్ సైకో ఇజానికి నిదర్శనమని తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ధ్వజమెత్తారు. టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా మాలేపాటి ఆధ్వర్యంలో కావలి టిడిపి కార్యాలయం వద్ద చేపట్టిన రిలేనిరాహారదీక్షలు మంగళవారం నాటికి 13వ రోజుకు చేరాయి. ఈ దీక్షలో మాలేపాటితో పాటు నియోజకవర్గ స్థాయిలోని తెలుగుదేశం పార్టీ విభిన్న ప్రతిభావంతుల(దివ్యాంగులు) నేతలు, సభ్యులు, నియోజకవర్గంలోని టిడిపి కుటుంబ సభ్యులు కూర్చున్నారు. ఈ సందర్భంగా మాలేపాటి మాట్లాడారు. చంద్రబాబునాయుడుని 18 రోజులుగా జైలులో వుంచారన్నారు. మేము 13 రోజులుగా శాంతియుతంగా రిలేనిరాహారదీక్షలు చేస్తున్నామన్నారు. కనీసం చంద్రబాబుకు జైలులో వసతులు కూడా కల్పించకుండా కక్ష సాధింపుతోనే ఈ ప్రభుత్వం వ్యవహరించడం దుర్మార్గమన్నారు. చంద్రబాబునాయుడు ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణా కార్యక్రమంలో అర్హత పొంది లక్షల మంది ఈ రోజు ఉద్యోగాలు చేస్తున్నారన్నారు. అటువంటి కేసులో ఆయనను జైలుకు పంపించడం జగన్ సైకో ఇజానికి నిదర్శనమని దుయ్యబట్టారు. ఇటువంటి కక్ష సాధింపు సియంని ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఇప్పటి వరకు చూడలేదని ఇకపై చూడబోరన్నారు. ఈ రిలేనిరాహారదీక్షకు తరలివచ్చిన విభిన్న ప్రతిభావంతుల నేతలు, విభిన్న ప్రతిభావంతుల విభాగం సభ్యులు, నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ దివ్యాంగులకు ఎల్లప్పుడూ తోడుగా వుంటుందన్నారు. మీకు ఏ సమస్య వచ్చినా తాను అండగా వుంటానన్నారు. దీక్షలో పాల్గొన్న దివ్యాంగులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలోనే విభిన్నప్రతిభావంతులకు పథకాలు అమలయ్యాయని తెలిపారు. వైసిపి ప్రభుత్వం వచ్చాక మమ్మల్ని పట్టించుకున్న దాఖలాలే లేవన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో ట్రైసైకిళ్లు, పింఛన్లు, రుణాలు దివ్యాంగులకు పూర్తి స్థాయిలో అందాయన్నారు. వైసిపి నేతలకు దివ్యాంగులంటే ఎందుకింత చిన్నచూపో అర్ధం కావడం లేదన్నారు. రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ వైపు నడుస్తామని తెలిపారు. ఈ దీక్షలో రాష్ట్ర టిడిపి విభిన్న ప్రతిభావంతుల నేత మండవ వెంకట్రావు, దివ్యాంగులు సోమయ్య, మీరయ్య, ఇనాయత్ హుస్సేన్, రాష్ట్ర టిడిపి యూత్ అధికార ప్రతినిధి బాలు, మధు, అరటి వేణు, సుబ్రమణ్యం, గాలం మాలకొండయ్య, మాధవరావు, తదితర దివ్యాంగులు పాల్గొన్నారు.










## రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ల జాబితాసవరణపై వారాంతపు సమావేశం



నెల్లూరు కార్పొరేషన్, సెప్టెంబరు26, ప్రభాతవార్త ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ కార్యక్రమం జిల్లాలో సక్రమంగా నిర్వహిస్తున్నట్లు నగర పాలక సంస్థ కమీషనర్ వికాస్ మర్మత్ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం కమీషనర్ ఛాంబర్‌లో జిల్లాలోని రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ల జాబితా సవరణపై వారాంతపు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ఇంటింటి సర్వేలో గుర్తించిన పెండింగ్‌లో ఉన్న అన్ని ఓటరు క్లైయిములు, అభ్యంతరాలను పరిష్కరిస్తున్నామని పేర్కొన్నారు. ఓటర్ల జాబితా సంక్షిప్తి సవరణ కార్యక్రమం అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తున్నామన్నారు. ఎన్నికల కమీషన్ వారి ఆదేశాల మేరకు తప్పులకు తావులేని, స్వచ్ఛమైన ఓటర్ల జాబితా తయారీకి ఎలక్షన్ విభాగం వారు అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. అదే విధంగా రేషలైజేషన్ పక్రియపై సూచనలు ఉంటే వెంటనే అందజేయాల్సిందిగా వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. ఈ సందర్భంగా సమావేశంలో పాల్గొన్న రాజకీయ పార్టీల ప్రతినిధులు ఓటర్ల జాబితాపై సంక్షిప్త సవరణ కార్యక్రమం కమీషనర్ ఆధ్వర్యంలో చక్కగా జరుగుతుందని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ ప్రతినిధులు అశోక్, రాజీవ్‌రెడ్డి, బాల శంకర్‌రెడ్డి, టీడీపీ నుంచి భువనేశ్వర్ ప్రసాద్, సీపీఐ నుంచి సిరాజ్, షాన్ వాజ్, రామరాజు, సీపీఎం నుంచి నరసింహ, బీజేపీ నుంచి నరేష్, ఏఈఆర్‌ఓలు దేవి కుమారి, దసయ్య, ఈడీటీ మాధవి తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ వసూళ్ళ లక్ష్యాలను వేగవంతం చేయండి- కమీషనర్



నెల్లూరు కార్పొరేషన్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త నగర పాలక సంస్థ పరిధిలోని ఆస్తిపన్ను, కుళాయి పన్ను, డ్రైనేజీ పన్ను కమర్షియల్ భవనాల బకాయిలు పన్నుల వసూళ్లకై రెవెన్యూశాఖకు నిర్దేశించిన లక్ష్యాలను వేగవంతంగా పూర్తి చేయాలని కమీషనర్ వికాస్ మర్మత్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. నెల్లూరు నగర పాలక సంస్థ రెవెన్యూ శాఖ అధికారులతో కమీషనర్ కార్యాలయంలో మంగళవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. రెవెన్యూ అధికారులు పన్నుల వసూళ్లు వేగవంతం చేయాలని, ఇప్పటికి బకాయిలు ఉన్న భవనాలకు నోటీసులు జారీ చేసి, బకాయిలు ఉన్న కమర్షియల్ భవనాలను గుర్తించి వసూళ్లను వేగవంతం చేయాలని ఆదేశించారు. నగర పాలక సంస్థకు చెందిన వాణిజ్య సముదాయాల యందు అద్దెకు ఉన్న గుత్తేదారులు అద్దె చెల్లించకుండా బకాయిలను వెంటనే వసూళ్లు చేయాలని, నగర వ్యాప్తంగా ప్రతి భవనాన్ని పన్ను పరిధిలోకి తీసుకొచ్చి నోటీసులు జారీ చేయాలని కమీషనర్ ఆదేశించారు. పన్ను వసూళ్లలో సచివాలయ అడ్మిన్ కార్యదర్శులకు లక్ష్యాలను నిర్దేశించి కార్పొరేషన్ ఆదాయం పెంచేందుకు అధికారులంతా కృషి చేయాలని కమీషనర్ సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో డిప్యూటీ కమీషనర్ చెన్నుడు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌లు పాల్గొన్నారు.

## ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారమే తొలగింపులు



కోవూరు, సెప్టెంబరు 26 ప్రభాతవార్త : గ్రామాల నుంచి పర్మినెంట్‌గా వెళ్లిన వారు, మృతిచెందిన వారు వారి వారి ఓట్లకు సంబంధించి ఒకటికి రెండు పర్యాయాలు నోటీసులు ఇచ్చిన తర్వాత వారి నుంచి ఎటువంటి సమాధానం రాని పక్షంలో మాత్రమే ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం అటువంటి ఓట్లను తొలగించడం జరుగుతుందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎం. రాజా రమేష్ ప్రేమ్‌కుమార్ అన్నారు. కోవూరులోని తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం అన్ని రాజకీయ పార్టీల నాయకులతో ఈ సర్వేకు సంబంధించి ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ . పర్మినెంట్‌గా మైగ్రేట్ అయినవారికి సంబంధించి నోటీసులు రిజిస్టర్ పోస్టు ద్వారా ఇవ్వడం జరుగుతుందన్నారు. అక్కడి నుంచి సమాచారం రాని పక్షంలో మరలా వలంటీర్ ద్వారా నోటీసు ఇచ్చి అప్పటికీ ఎటువంటి రిప్లై రాని పక్షంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం అటువంటి ఓట్లను తొలగించడం జరుగుతుందన్నారు. చేసే ఈ పని అంతా పారదర్శకంగా జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. వీటికి సంబంధించి ఊమైనా సందేహాలు ఉంటే సంబంధిత తహసీల్దార్ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పద్మజ, వైసీపీ , బీజేపీ, తెలుగుదేశం, సీపీఎం పార్టీలకు చెందిన నాయకులు ఉన్నారు.